అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
బుధవారం 01, జనవరి 2024 | సంపుటి :02 | సంచిక :279 | పేజీలు :02

5న వరంగల్‌కు డిప్యూటీ సీఎం

అక్షరదర్బార్, వరంగల్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈనెల 5న వరంగల్ జిల్లాలో పర్యటించను న్నట్లు తెలిసింది. గీసుకొండ మండలం మొగిలిచర్ల వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో భట్టి పాల్గొంటారని సమాచారం.

ప్రజాపోరాటాలపార్టీ సీపీఐ

జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి

సీపీఐలో పలువురి చేరిక

03

సీఎం రేవంత్ విదేశీ పర్యటన

- ఈనెల 14, 15 తేదీల్లో ఆస్ట్రేలియా..
- 16, 17 తేదీల్లో సింగపూర్ టూర్
- క్రీడల ప్రగతిపై సీఎం బృందం అధ్యయనం

03

యాప్‌లో సమస్యలున్నాయా ?

- ఇందిరమ్మ ఇళ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన కలెక్టర్ సత్యశారద
- వారంలోపు వందశాతం పూర్తిచేయాలని ఆదేశాలు
- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

03

సంస్థాగతంపై గులాబీ గురి

- పార్టీ బలోపేతంపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి
- ప్రభుత్వ విధానాలపై మరింత బలంగా ప్రజల్లోకి..
- స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా వ్యూహాలు
- ఫిబ్రవరి లేదా మార్చిలో పార్టీ బహిరంగ సభ
- అక్టోబర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక !

- కొత్త సంవత్సరంలో కొత్త కమిటీలు
- గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా..

02



సంస్థాగత నిర్మాణంపై బీఆర్ఎస్ దృష్టి సారించింది. కొత్త సంవత్సరంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీలను పూర్తిస్థాయిలో పటిష్టం చేయాలని భావిస్తోంది. అధికారం కోల్పోయిన తర్వాత ఇప్పటి వరకు పార్టీ నిర్మాణంపై అధిష్టానం దృష్టిసారించలేదు. దీంతో వార్డు, డివిజన్ కమిటీలతోపాటు కొన్ని నియోజకవర్గాలు, జిల్లాలకు ఇన్‌చార్జిలు కూడా లేరు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పార్టీపరంగా కార్యక్రమాలు చేస్తున్నా.. కమిటీలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంది. మరోపక్క స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండంతో అధిష్టానం అలర్ట్ అయింది. కొత్త సంవత్సరంలో కొత్త కమిటీల ఏర్పాటుతో శ్రేణుల్లో జోష్ నింపడమే ాగాక, ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజల్లోకి మరింత బలంగా వెళ్లాలని ఆలోచన చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది.

-అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

అక్షరదర్బార్‌కు శుభాకాంక్షలు

క్యాలెండర్లను ఆవిష్కరించిన ప్రముఖులు

నిత్య నూతనంగా వెలువడుతూ అక్షరదర్బార్ తెలుగు దినపత్రిక అనతికాలంలోనే పాఠకుల ఆదరణ చూరగొందని ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. బుధవారం వేర్వేరు చోట్ల వారు అక్షరదర్బార్–2025ను క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంచలనాత్మక కథనాలతో అక్షరదర్బార్ డిజిటల్ మీడియా రంగంలో తనదైన ముద్ర వేసుకుందన్నారు. అనంతరం అక్షరదర్బార్ యాజమాన్యం, సిబ్బందితోపాటు పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. – అక్షరదర్బార్, నెట్‌వర్క్

04

అక్షర దర్బార్
voice of the people తెలుగు దినపత్రిక

సంస్థాగతంపై గులాబీ గురి

- పార్టీ బలోపేతంపై అధిష్ఠానం ప్రత్యేక దృష్టి

- కొత్త సంవత్సరంలో కొత్త కమిటీలు
- గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా..
- ప్రభుత్వ విధానాలపై బలంగా ప్రజల్లోకి..
- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా వ్యూహాలు
- ఫిబ్రవరి లేదా మార్చిలో బహిరంగ సభ
- అక్టోబర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక !

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: సంస్థాగత నిర్మాణంపై బీఆర్ఎస్ దృష్టి సారించింది. కొత్త సంవత్సరంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా పార్టీ కమిటీలు, అనుబంధ కమిటీలను పూర్తిస్థాయిలో పటిష్టం చేయాలని భావిస్తోంది. అధికారం కోల్పోయిన తర్వాత ఇప్పటి వరకు పార్టీ నిర్మాణంపై అధిష్ఠానం దృష్టిసారించలేదు. దీంతో వార్డు, డివిజన్ కమిటీలతో పాటు కొన్ని నియోజకవర్గాలు, జిల్లాలకు ఇన్‌చార్జిలు కూడా లేరు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పార్టీపరంగా కార్యక్రమాలు చేస్తున్నా.. కమిటీలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంది. మరోపక్క స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండంతో అధిష్ఠానం అలర్ట్ అయింది. కొత్త సంవత్సరంలో కొత్త కమిటీల ఏర్పాటుతో శ్రేణుల్లో జోష్ నింపడమేగాక, ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజల్లోకి మరింత బలంగా వెళ్లాలని ఆలోచన చేస్తున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది.

ఊసేలేదు

బీఆర్ఎస్ ప్రతిపక్షంలోకి వచ్చాక 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో పది అసెంబ్లీ స్థానాల్లో కొత్త ఇన్‌చార్జ్‌లను నియమించాల్సి ఉంది. అలాగే పార్టీ అనుబంధ విభాగాలకు కమిటీలను ప్రకటించాల్సి ఉంది. అనుబంధ విభాగాల కమిటీలు లేకపోవడంతో పార్టీ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలోకి వెళ్లడంలేదని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అధికారం కోల్పోయిన తర్వాత తెలంగాణ భవన్‌లో 17 పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశాలను నిర్వహించారు. ఆ సందర్భంగా పార్టీ పునర్నిర్మాణంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తామని అగ్రనేతలు భరోసా ఇచ్చారు. అయితే ఏడాది పూర్తి అయినా పార్టీ కమిటీలపై ఊసేలేదని గులాబీ పార్టీ కేడర్‌లో అంతర్గతంగా చర్చజరుగుతోంది.

బాధ్యతలెవరికి ?

అధికారంలో ఉన్నప్పుడు పార్టీ నిర్మాణంపై బీఆర్ఎస్ పార్టీ దృష్టి సారించలేదని, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చాక నిర్మాణంపై దృష్టి పెట్టకపోతే పార్టీ బలోపేతం కావడం కష్టం అనే అభిప్రాయం గులాబీ పార్టీలో వ్యక్తం అవుతోంది. దీంతో పార్టీ రాష్ట్ర కమిటీ ఏర్పాటు అంశంపై కేసీఆర్ కసరత్తులు చేస్తున్నట్లు చర్చ నడుస్తోంది. ఈనేపథ్యంలో ఈసారి రాష్ట్ర కమిటీ కూర్పు ఏ విధంగా ఉండబోతోంది అనే దానిపై గులాబీ నేతలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇచ్చారు. మరి ఈసారి జిల్లా అధ్యక్ష పదవులను ఎవరికి ఇస్తారు అనే దానిపై చర్చనడుస్తోంది.

వర్ధన్నపేటకు ఇన్ చార్జి లేరు..

2022 జనవరి 26న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులను ప్రకటించింది. జిల్లా అధ్యక్షుల నియామకాలను సైతం చాలా కాలం వాయిదా వేసిన కేసీఆర్ ఎట్టకేలకు 33 జిల్లాలకు బాస్‌లను ప్రకటించారు. ఆ తర్వాత పూర్తిస్థాయి కార్యవర్గం లేదు. పలు సందర్భాల్లో జిల్లా కార్యవర్గాన్ని పూర్తిస్థాయిలో నియమించాలని, లేనిపక్షంలో కనీసం పార్టీ అనుబంధ జిల్లా అధ్యక్షులను ప్రకటించాలని జిల్లా అధ్యక్షులు అధినేతను కోరారు. అయితే అధిష్ఠానం మాత్రం ఇంతకాలం జిల్లా అధ్యక్షులతోనే నెట్టుకొని వచ్చింది. 2023 ఎన్నికల్లో ఓటమి తర్వాత పలువురు జిల్లా అధ్యక్షులు పార్టీని వీడినప్పటికీ వారి స్థానంలోనూ కొత్తవాళ్లను నియమించలేదు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధ్యక్ష పీఠంతోపాటు వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి నియామకం చేపట్టకపోవడంతో నేతల్లో అంసతృప్తి నెలకొంది. ఈక్రమంలోనే సంక్రాంతి తర్వాత కొత్త కమిటీల నియామకం చేపట్టి పార్టీని పటిష్టం చేయాలని అధి నాయకత్వం యోచిస్తున్నట్లు అంతర్గతంగా చర్చ జరుగుతోంది.

అప్పుడే కేసీఆర్ బయటకు..

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. కేసీఆర్ తమ ట్రంప్ కార్డ్ అని.. ఆయన ఎప్పుడు రావాలో.. ఆయనకు తెలుసున్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఫిబ్రవరి, మార్చిలో పార్టీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. వేసవికాలం నుంచి పార్టీ సభ్యత్వ నమోదు ఉంటుందన్నారు. అక్టోబర్‌లో బీఆర్ఎస్ అధ్యక్షుడి ఎన్నిక ఉంటుందని.. కేసీఆర్‌ను తాను పార్టీ అధ్యక్షుడిగా ప్రతిపాదిస్తానన్నారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్పీకర్ త్వరగా నిర్ణయం తీసుకుంటారని తాము భావిస్తున్నామని, స్పీకర్ తేల్చకపోతే సుప్రీంకోర్టుకు వెళ్లనున్నట్లు స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఈ ఏడాది ఉప ఎన్నికలు రావొచ్చని కేటీఆర్ అన్నారు.

మాట్లాడుతున్న వరంగల్ డీటీవో వేణుగోపాల్

హనుమకొండ డిపోలో జాతీయ భద్రత మాసోత్సవాలు

హన్మకొండ: ప్రమాద రహిత డ్రైవింగ్ లక్ష్యంగా ప్రతి డ్రైవర్ పని చేయాలని వరంగల్ డిటీఓ జి వేణుగోపాల్ ఆర్టీసీ డ్రైవర్లకు పిలుపునిచ్చారు. హన్మకొండ ఆర్టీసీ డిపోలో బుధవారం డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ ఆధ్వర్యంలో జాతీయ భద్రత మాసోత్సవ ప్రారంభ కార్యక్రమం జరిగింది. జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న జాతీయ భద్రత మాసోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ, సెల్ ఫోన్ మాట్లాడకుండా డ్రైవింగ్ చేసి ప్రమాదాలను నివారించాలన్నారు. ప్రతి డ్రైవర్ సరైన ఆహారాన్ని తీసుకుంటూ,తగిన విశ్రాంతి తీసుకోవాలన్నారు. కొన్ని సమయాలలో ప్రమాదాలను నివారించడానికి చాకచక్యంగా డ్రైవింగ్ చేయాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. అప్రమత్తంగా డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలను నివారించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎం వి ఐ లు రమేష్ రాథోడ్, కిషోర్, ఏ ఎం వీ ఐ లు శ్రావ్య, ఉదయ్, ఆర్టీసీ సూపర్వైజర్లు నజియా సుల్తానా, వి చంద్రశేఖర్, ఆర్టీసీ డ్రైవర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్ శాయంపేట : ఇటీవల గుండెపోటుతో మరణించిన శాయంపేట మండల నవ తెలంగాణ పాత్రికేయుడు బాల్నె తిలక్ బాబు కుటుంబాన్ని భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండల కేంద్రంలోని నివాసంలో పరామర్శించారు. పాత్రికేయునిగా మండలంలో ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషి చేశాడని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్, నాయకులు చిందం రవి పాల్గొన్నారు.

కొయ్యూర్ పోలీసుల విస్తృత తనిఖీలు..

అక్షర దర్బార్ మల్హర్ : మండలంలో కొత్త సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ ఖరుగ్ ఆదేశాల మేరకు కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పోలీసులు జాగ్రత్త పడ్డారు. సాయంత్రం నాలుగు గంటల నుంచే కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేశారు. మండలంలో అల్లరు, గొడవలు తలెత్తకుండా ఉండేందుకు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. రాత్రి వేళ వాహనాల స్పీడ్ను నియంత్రించేందుకు కొయ్యూర్, తాడిచెర్ల సెంటర్ ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు తనిఖీలు చేశారు. అడుగడుగునా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేశారు.

తనిఖీలు చేస్తున్న పోలీసులు

మృతుల కుటుంబాలకు పుట్ట మధూకర్ పరామర్శ

అక్షర దర్బార్, కాటారం: కాటారం మండకేంద్రానికి చెందిన బొడ్డు లక్ష్మి నారాయణ, దొంగిరి బుచ్చయ్య, బొమ్మన మొండక్క లు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగితెలుసుకుని వారిని ఓదార్చారు.మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పుట్ట మధు వెంట కాటారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్, నాయకులు పంతకాని సదువలి,మండల లక్ష్మారెడ్డి,కొండగొర్ల వెంకటస్వామి,గాలి సదవలి,శ్రీలక్ష్మి చౌదరి,వంగల రాజేందర్ చారి,జక్కు శ్రవణ్,రామిళ్ల రాజులు ఉన్నారు.

5న వరంగల్ కు డిప్యూటీ సీఎం

అక్షరదర్బార్, వరంగల్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈనెల 5న వరంగల్ జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిసింది. గీసుకొండ మండలం మొగిలిచర్ల వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో భట్టి పాల్గొంటారని సమాచారం. అనంతరం జరిగే బహిరంగ సభకూ విక్రమార్క హాజరవుతారని తెలిసింది. డిప్యూటీ సీఎంతో పాటు ఇతర మంత్రులు కూడా ఆయన పర్యటనలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం. భట్టి విక్రమార్క మొగిలిచర్ల పర్యటన ఏర్పాట్లను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పర్యవేక్షిస్తున్నట్లు తెలిసింది. డిప్యూటీ సీఎం ఇతర కార్యక్రమాల్లో కూడా పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం.

సీఎం రేవంత్ విదేశీ పర్యటన

- ఈనెల 14, 15 తేదీల్లో ఆస్ట్రేలియా..
- 16, 17 తేదీల్లో సింగపూర్ టూర్
- క్రీడల ప్రగతిపై సీఎం బృందం అధ్యయనం

అక్షరదర్బార్, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 15 నుంచి విదేశీ పర్యటనకు వెళ్లనున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియా, సింగపూర్, స్విట్జర్లాండ్‌లో రేవంత్ బృందం పర్యటించనుంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా ఈనెల 20 నుంచి 24 వరకు 5 రోజులపాటు ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సు జరగనుంది. ఈనేపథ్యంలో జనవరి 21 నుంచి 23 వరకూ సీఎం రేవంత్‌తోపాటు ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజన్, ఇతర ఉన్నతాధికారులు సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40వేల కోట్లకుపైగానే పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో చేసుకుంది. అవి కార్యరూపం దాల్చి వేర్వేరు దశల్లో ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు తెలిపారు. ప్రస్తుత దావోస్ పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం బృందం ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

పారిశ్రామిక వేత్తల సమావేశం

దావోస్ పర్యటనకు ముందు సీఎం రేవంత్ రెడ్డి ఆస్ట్రేలియా వెళ్లనున్నారు. ముందస్తు షెడ్యూల్ ప్రకారం ఈనెల 13నే పర్యటనకు ఏర్పాట్లు చేయాలని భావించినా, సంక్రాంతి పండుగ తర్వాత 15న బయలుదేరే ఆలోచన చేస్తున్నారని సమాచారం. సీఎం రేవంత్ ఆస్ట్రేలియా పర్యటనలో ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎండీ సోనీ బాల, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియాలో క్వీన్స్‌లాండ్ క్రీడా విశ్వవిద్యాలయాన్ని వీరు పరిశీలిస్తారు. ఆస్ట్రేలియాలో మూడు నాలుగు రోజుల పాటు పర్యటించిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి బృందం సింగపూర్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. అక్కడ రెండు రోజుల పాటు షాపింగ్ మాల్స్‌పై క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలిస్తారు. సింగపూర్‌లో పారిశ్రామిక వేత్తల సమావేశంలోనూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం దావోస్‌కు చేరుకుని ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొననున్నారు.

మాజీ ఎమ్మెల్యేకు గంట కళావతి శుభాకాంక్షలు

అక్షర దర్బార్, పరకాల: పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి బీఆర్ఎస్ పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం హనుమకొండలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో మహిళా అధ్యక్షురాలు గంట కళావతి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి, మహిళ నాయకురాలు ఇర్ల పాపా, సౌందర్య, వసంత, సైహిన్, రాణి, జారిన్ తదితరులు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న గంట కళావతి

ప్రజా పోరాటాల పార్టీ సీపీఐ

- జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి
- సీపీఐలో పలువురి చేరిక

అక్షరదర్బార్, హనుమకొండ: ప్రజా పోరాటాల ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేది సీపీఐ మాత్రమేనని ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని జిల్లా కార్యాలయంలో హనుమాన్ నగర్ ప్రాంతానికి చెందిన పలువురు ఎంసీపీఐ నుండి సీపీఐలో చేరగా వారికి చాడ వెంకట్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. సీపీఐ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి కావస్తున్నాయని, ఈ సందర్భంగా గ్రామ గ్రామాన ఎర్రజెండా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ

పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న చాడ

సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎన్ అశోక్ స్టాలిన్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీపీఐ కార్యాలయంలో న్యూఇయర్ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అక్షరదర్బార్, హన్మకొండ: నూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ పెద్దమ్మ గడ్డ, కాజీపేట బాపూజీ నగర్‌లోని చర్చిల్లో న్యూఇయర్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం కడిపికొండలోని పల్లం కన్వెన్షన్ హాల్ లో జరిగిన వడ్డేపల్లి మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకులు ఎలకంటి నాగరాజు మనుమడి మొదటి పుట్టిన రోజు వేడుకలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి భద్రకాళీ అమ్మవారిని, శ్రీ షిరిడీ సాయినాథ్, బట్టల బజారులోని శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

పూజలు చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు

చెన్నారావుపేట లో సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్

సర్వే యాప్‌లో సమస్యలున్నాయా ?

- ఇందిరమ్మ ఇళ్ల సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన కలెక్టర్ సత్య శారద
- వారంలోపు వంద శాతం పూర్తిచేయాలని ఆదేశాలు
- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అక్షరదర్బార్, వరంగల్ /నర్సంపేట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. బుధవారం సంగెం మండలం పల్లరుగూడ గ్రామంలో, చెన్నారావుపేట మండలంలోని చెన్నారావుపేట, జీడిగడ్డ తండా, కొనాపురం గ్రామాల్లో నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందితో మాట్లాడారు. యాప్‌లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా ? అని అడిగారు. యాప్‌లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా..? లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో మొత్తం 79 శాతం సర్వే నమోదైందని, సర్వే పూర్తయిన గ్రామాల సిబ్బందిని సర్వే పూర్తికాని గ్రామాలకు పంపి వేగంగా చేపట్టి గురువారం సాయంత్రం నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ వందశాతం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

చిగురు వేణు కుటుంబానికి పుట్ట మధూకర్ పరామర్శ..

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మండల కేంద్రానికి చెందిన చిగురు వేణు కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. ఇటీవల చిగురు వేణు గుండెపోటుతో మరణించగా ఆయన కుటుంబాన్ని ఓదార్చి ధైర్యాన్ని చెప్పారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస రావు, పార్టీ మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మాజీ ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, పెండ్యాల మనోహర్, తడకల రమేష్, అలీమ్ ఖాన్, వెన్నంపెల్లి మహేష్, తోపాటు పలువురు పాల్గొన్నారు.

నర్సంపేటలో అక్షర దర్బార్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

అక్షర దర్బార్ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్ పత్రికకు శుభాకాంక్షల వెల్లువ

పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రముఖులు

అక్షరదర్బార్, నర్సంపేట: నిత్య నూతనంగా వెలువడుతూ అక్షరదర్బార్ తెలుగు దినపత్రిక అనతికాలంలోనే పాఠకుల ఆదరణ చూరగొందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో అక్షరదర్బార్-2025ను క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంచలనాత్మక కథనాలతో అక్షరదర్బార్ డిజిటల్ మీడియా రంగంలో తనదైన ముద్ర వేసుకుందన్నారు. అనంతరం అక్షరదర్బార్ యాజమాన్యం, సిబ్బందితోపాటు పాఠకులకు శుభాకాంక్షలు తెలిపారు. నర్సంపేటలోని తన కార్యాలయంలో ఏసీపీ కిరణ్‌కుమార్ అక్షరదర్బార్-2025ను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణలో పత్రిక ప్రతినిధులు సర్వేశ్ దూదికట్ల, వంగాల ప్రేమ్‌సాగర్‌రెడ్డి తదితరులున్నారు.

రాణాప్రతాప్ శుభాకాంక్షలు

హన్మకొండలోని తన నివాసంలో బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణాప్రతాప్ అక్షరదర్బా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. పరకాలలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్ కుమార్, బీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ పటేల్, 14 వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, బీజేపీ హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న, హరీష్‌రావు సోషల్ మీడియా టీం లీడర్ దాసరి రవి క్యాలెండర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పత్రిక ప్రతినిధి ఐలి విజయ్ కుమార్ ఉన్నారు.

అక్షర దిక్సూచి అక్షర దర్బార్

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అక్షర దర్బార్, శాయంపేట : అక్షర దిక్సూచి అక్షర దర్బార్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఆయన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిపోర్టర్ దేవ్ సింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్, పరకాల మార్కెట్ వైస్ చైర్మన్ బుజ్జన్న, మాజీ ఎంపీటీసీ కొమ్ముల భాస్కర్, చిందం రవి పాల్గొన్నారు.

స్ఫూర్తిని కొనసాగించాలి

అక్షర పోరాటంలో స్ఫూర్తిని కొనసాగిస్తూ అక్షర దర్బార్ పత్రిక ప్రజల మన్నలను పొందాలని శాయంపేట ఎస్సై పరమేష్ అన్నారు. బుధవా రం ఆయన పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించా రు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న పత్రిక సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ ప్రసాద్, రవీందర్ పాల్గొన్నారు.

ప్రజల నాడి అక్షర దర్బార్ : పుట్టమధు

అక్షర దర్బార్, మహాదేవపూర్ : ప్రజల నాడిగా అక్షర దర్బార్ అనతి కాలంలోనే అభివృద్ధి చెందిందని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. మహాదేవపూర్ మండల కేంద్రంలో అక్షర దర్బార్ క్యాలెండర్ ను ఆయన బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మాజీ ఉపసర్పంచ్ సల్మాన్ ఖాన్, నాయకులు అలీమ్ ఖాన్, పెండ్యాల మనోహర్, తడకల రమేష్, వెన్నంపల్లి మహేష్ పాల్గొన్నారు.

అభినందనలు..

అక్షర్ దర్బార్ పత్రికకు మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం అక్షర దర్బార్ క్యాలెండర్ ను ఎస్సై ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రజల వారధిగా నడుస్తున్న అక్షర దర్బార్ పత్రిక ఇంకా ఎంతో ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు.

అనతి కాలంలోనే ప్రజాదరణ

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన పత్రికగా అక్షర దర్బార్ నిలిచిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అక్షర దర్బార్ నర్సంపేట డివిజన్ ఇంచార్జ్ ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక నూతన క్యాలెండర్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జర్నలిస్ట్ సర్వేశ్వర్, పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తక్కలపల్లి రవీందర్ రావు, వేముల సాంబయ్య గౌడ్, చింతల సాంబరెడ్డి, ఓర్సు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అక్షర దర్బార్ ఓ సంచలనం..

అక్షర దర్బార్ దినపత్రిక అనతికాలంలోనే సంచలనంగా మారిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. బుధవారం ఆయన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ క్యాలెండర్ ఆవిష్కరించారు.

నర్సంపేటలో అక్షర దర్బార్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఏసీపీ కిరణ్ కుమార్

కాటారంలో క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, సీఐ నాగార్జున రావు, ఎస్సైలు

అక్షర దర్బార్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన శాయంపేట ఎస్సై పరమేష్

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తన్నీరు హరీష్‌రావు సోషల్ మీడియా టీం లీడర్ దాసరి రవి

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ సనత్ కుమార్ పటేల్

క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

అక్షర దర్బార్ క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్

అక్షర దర్బార్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి

పరకాల పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్ కుమార్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

పరకాలలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎర్ర రామన్న

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పరకాల 14వ వార్డు కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్